ఉమ్మడి వరంగల్ తరంగాలు
హనుమకొండ - వరంగల్ - జనగామ - మహబూబాబాద్ - భూపాలపల్లి - ములుగు

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



# దేశాన్ని పరిపాలిస్తున్న గాడ్సే వారసులు



తీవ్రవాదులలాగా బీజేపీ నేతలు మాట్లాడుతుంటే ప్రధాని, హోమ్ మంత్రి చోద్యం చూస్తున్నారు.

కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేసిన ఏకైక నేత రాహుల్ గాంధీ

దేశం కోసం ప్రాణత్యాగలు చేసిన కుటుంబం రాహుల్ గాంధీది.

మా కార్యాకర్తలు ప్రతిసారి సహనం పాటించడం కుదరదు

తెలంగాణ పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**గాడ్సే వారసులు దేశాన్ని పరిపాలిస్తున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.బుధవారం



ఏఐసీసీ,టీపీసీసీ ఆదేశాల మేరకు పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా హనుమకొండ జిల్లా అంబేద్కర్ సెంటర్ వద్ద హనుమకొండా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్

2

## వెజిటబుల్ కలెక్షన్ సెంటర్ ను ప్రారంభించిన టేస్కాబ్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు



**తరంగాలు ప్రతినిధి/వరంగల్** పార్మ్ రైజ్ వన్ ప్రాజెక్టు లో భాగంగా ఫ్యాక్స్ శామీర్ పేట ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెజిటబుల్ కలెక్షన్ సెంటర్ ను తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు, వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2020

2

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న టీపిసిసి చీఫ్



**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ అమ్మవారి దేవాలయాన్ని టి.పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన టి..పి.సి.సి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు ఆలయ ఈ.ఓ,సహాయ కమీషనర్ శేషుభారతి, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. శ్రీ మహేష్ కుమార్ గౌడ్ వెంట ఎం.పి కడియం కావ్య, ఎం.ఎల్.సి బస్వరాజు సారయ్య, నగర మేయర్ గుండు

2

## టిపిసిసి చీఫ్ కు ఘన స్వాగతం పలికిన టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నెమ్మాని శేఖర్ రావు



**తరంగాలు ప్రతినిధి / వరంగల్:**వరంగల్ పర్యటన సందర్భంగా వచ్చిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు టి పి సి సి లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నెమ్మాని శేఖర్ రావు గజమాలతో సత్కరించి, ఘనంగా స్వాగతం పలికారు

## పిల్లల ఆరోగ్యం కాపాడేందుకు లోడి సంస్థ ముందుంటుంది




లిడైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి

**తరంగాలు ప్రతినిధి: వరంగల్** సాంఘిక సేవా సంస్థ నందు :సీఏబిఏ ప్రోగ్రాంలో భాగంగా లోడి గ్రామస్థాయి, మండలస్థాయి అడ్వకేసీ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నారు.ఏ ఆర్ టీ మందుల నిర్వహణ, పిల్లల భవిష్యత్ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలు, మంచి,చెడు అలవాట్ల గురించి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వుండాలని ఆరోగ్య విషయాల్లో తగిన

2



# గాడ్సే వారసులు దేశాన్ని పరిపాలిస్తున్నారు

(మొదటి తరువాయి) క ొ ం వ ా ం గౌడ్,తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...బిసి బిడ్డ మా అందరి ఆప్తుడు మహేష్ కుమార్ కి పీసీసీ అధ్యక్షులుగా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.10ఏళ్ళు ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉన్న తీసుకొని గొప్ప కుటుంబం గాంధీలది అని గుర్తు చేశారు.గాంధీ కుటుంబం మొత్తం కూడా దేశం కోసం ప్రాణాత్యాగాలు చేసిందన్నారు.రాహుల్ గాంధీ అన్నివర్గాల ప్రజల కష్టాలు స్వయంగా తెలుసుకోవాలని కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జూడో యాత్ర చేసిన ఏకైక నేత రాహుల్ గాంధీ, బీజేపీ నేతల వివాదాస్ప వాక్యాలపై హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.దేశాకోసం ప్రాణాత్యాగాలు చేసే కుటుంబాన్ని టెర్రరిస్ట్ గా మాట్లాడే నాయకులకు ఖాభార్ధార్ మా కార్యాకర్తలు ప్రతిసారి సహనం పాటించడం కుదరదు అన్నారు.రాహుల్ గాంధీకి దేశ ప్రజల్లో వస్తున్న ప్రజాదరణ పట్ల నరేంద్ర మోడీ,అమిత్ షా లు చేస్తున్న కుట్ర చేస్తున్నారని, ప్రతి కాంగ్రెస్ సైనికులం రాహుల్ గాంధీ ప్రాణానికి అండగా ఉంటామని అన్నారు.

**గాడ్సే వారసులు దేశాన్ని పరిపాలిస్తున్నారు. తెలంగాణ పీసీసీ చీఫ్**

రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా, ప్రజాస్వామ్యాన్ని లెక్కచేయకుండా బీజేపీ కేంద్ర మంత్రి,ఎమ్మెల్యే లు ప్రధాన మంత్రి మోడీ, హోమ్ మంత్రి అమిత్ షా కనుసన్నల్లో గాడ్సే విధానాలను అనుసరిస్తున్నారాని అన్నారు.తీవ్రవాదులలాగా బీజేపీ నేతలు మాట్లాడుతుంటే ప్రధాని, హోమ్ మంత్రి చోద్యం చూస్తున్నారు.ఈ రోజు రాహుల్ గాంధీ ఆషామాషీ వ్యక్తి కాదు, దేశ ప్రజలు ఒక ప్రధానమంత్రి కావాలని చూస్తున్న నేతను పట్టుకుని నాలుక కోస్తా, టెర్రరిస్ట్ గా సంభోదిస్తే సహించేది లేదని అన్నారు.ఆనాడు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వాళ్ళ సొంత ప్రయోజనాల కోసం కానీ,పార్టీ ప్రయోనాల కోసం కానీ మరణించలేదు.దేశ ప్రయోజనాల దృష్ట్యా,దేశ భద్రత దృష్ట్యా, దేశంలో తీవ్రవాదం రూపు



మాపాలనే చర్యలో త్రివ్రవాదుల చేతులో హత్యకాబడినారు.ఆనాడు ఈ దేశానికే ఒక సంపన్న కుటుంబంగా ఉండి దేశం కోసం ప్రాణత్యాగలు చేసిన కుటుంబం రాహుల్ గాంధీది.అగర్బ శ్రీమతుడిగా ఉండికూడా దేశ స్వతంత్ర పోరాటంలో దేశంలో ఎవరులేని విధంగా 16ఏళ్ళు దేశంకోసం జైలు జీవితం గడిపారు.మోడీ ఏ రోజైన దేశంకోసం జైలుకు వెల్లిన దాఖలాలు ఉన్నాయా, కనీసం నీ ఇంట్లో కుక్క అయిన ప్రాణత్యాగం చేసిందా అని ప్రశ్నించారు.ఇలాంటి నేతలు చరిత్రను మరిపించే చర్యలు చేస్తున్నారు.దేశంలో రాహుల్ కి వస్తున్న ఆదరణ జీర్ణించుకోలేక బీజేపీ పార్టీ చేస్తున్న కుట్రలు భాగమే అని అన్నారుఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుఎర్రబెల్లి స్వర్ణ ,మేయర్ గుండు సుధారాణి,పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య , ఎమ్మెల్యే లు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు,గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య , ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెజిటబుల్ కలెక్షన్ సెంటర్ ను ప్రారంభించిన టేస్కాబ్ ఛైర్మన్ మార్నెని రవీందర్ రావు

(మొదటి తరువాయి) వ సంవత్సరం వరకు నష్టాలలో ఉన్న ఎఫ్ ఎస్ సి ఎస్ శామీర్ పేట ప్రస్తుత అధ్యక్షులు,పాలకవర్గం చేపట్టిన విన్నూత కార్యక్రమాల వలన వరుసగా లాభాలలో బాటలో నడుస్తుందన్నారు..కమర్షియల్ బ్యాంకు తో అనుసంధానం అయినప్పుడు ఎటువంటి పంట రుణాలు కాని లాంగ్ టర్మ్ లోన్స్ కానీ సొసైటీ నుండి ఇవ్వడంలేదు.డిసిసిబి తో అనుసంధానం అయిన తరువాత అన్ని రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.అదేవిదంగా అంతకుముందు 1 వడ్ల కొనుగులు కేంద్రం ఉంటే, దాన్ని ఇప్పుడు 6 కి పెంచడం జరిగిందన్నారు.డిసిసిబి నుండి పీఏసీఎస్ ఎస్ ఎంఎస్సీ కింద వివిధ ఇన్ఫ్రాస్ట్రక్చర్ యాక్టివిటీస్ కి రుణం పొంది, రైతులకి మెరుగైన సేవలు అందించడం జరుగుతుంది.రోబో బ్యాంక్(నెదర్లాండ్) , మాస్టర్ కార్డ్, బేయర్ మరియు టేస్కాబ్ భాగస్వామ్యంతో ఫార్మ్ రైస్ వన్ వ్యవసాయ మార్పిడి వేదికను అబివృద్ధి చేయాలని ప్రతిపాదించడం జరిగిందన్నారు.ఈ ఫారమ్ ద్వారా ఫాక్స్ రైతులకు కావాల్సిన విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు సేకరణ మరియు అమ్మక పద్ధతులపై అవగాహన మార్కెటింగ్ మొదలగు బహుళ సేవా కార్యకలాపాలను చేపట్టడం జరుగుతుందని



అన్నారు.ముందుగా ఈ ప్రాజెక్టు మన రాష్ట్రంలోని 4 డిసిసిబిలు హైద్రాబాద్,ఖమ్మం,కరీంనగర్ మరియు వరంగల్ జిల్లాల పరిధిలోని 16 పాక్స్ లకు ప్రయోగాత్మకంగా పైలెట్ ప్రాజెక్టు ద్వారా అమలు చేయాలని మా టేస్కాబ్ బోర్డు డైరెక్టర్లు నిర్ణయించడం జరిగిందన్నారు.ఇవన్నీ కారణాల వలన ఫార్మ్ రైస్ వన్ ప్రాజెక్ట్ కి పైలెట్ ప్రాజెక్టుగా శామీర్ పేట ని ఎంపిక చేయడం జరిగిందన్నారు.మొట్టమొదట గా రాష్ట్రంలోనే మొదటి వెజిటబుల్ కలెక్షన్ సెంటర్ ను ప్రారంభించడం గర్వించదగ్గ విషయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి డిసిఎంఎస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి,నాబార్డ్ సిజిఏం సుశీల చింతల,టేస్కాబ్ సిజిఏం జ్యోతి,ఫాక్స్ డైరక్టర్లు, ప్రాజెక్ట్ భాగస్వామ్య ప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యం కాపాడేందుకు లోడి సంస్థ ముందుంటుంది



(మొదటి తరువాయి) జాగ్రత్తలు పాటించాలని, పిల్లల భవిష్యత్తు కొరకు తల్లి దండ్రులు మార్గదర్శి కంగావుండాలని ఫాదర్ ఇన్నా రెడ్డి క్లుప్తంగా వివరించారు.ఈ సంస్థ ద్వారా భవిష్యత్ లో మరిన్ని సహాయ సహకారాలు పిల్లలకు అందించి, వారి ఆరోగ్యం కాపాడుటకు తగిన చర్యలు లోడి సంస్థ తీసుకుంటుంది అని ఫాదర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ వీరబాబు ,బాలశోరి, కిరణ్కుమార్ రెడ్డి. శిరీష పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న టీపిసిసి చీఫ్



(మొదటి తరువాయి)

సుధారాణి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎం.ఎల్.ఏ లు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి,గండ్ర సత్యనారాయణ రావు, మాజీ ఎం.ఎల్.సి కొండా మురళీధర్రావు, ఎర్రబెల్లి స్వర్ణ పుల్లా పద్మావతి తదితరులున్నారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మహామండపంలో మహాదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేసి అమ్మవారి చిత్రపటాన్ని అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ఆలయ ఈ.ఓ అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్ టి. శ్రీకాంతారావు, సహాయ కమీషనర్ రామల సునీత తదితరులున్నారు.

